మహా కుంభమేళాలో పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అయోధ్యలో రాంలాలను దర్శించుకున్నారు. - పరిగి, ఫిబ్రవరి 22

కంకల్‌లో మ్యూజియం ఏర్పాటు చేయాలి

ఎంపీని కలిసిన యువజన సంఘాల నాయకులు

పూడూరు, ఫిబ్రవరి 22 : కళ్యాణి చాళుక్యుల కాలంలో రాసిన శాసనాలు, విగ్రహాల భద్రత కోసం మ్యూజియం ఏర్పాటు చేయాలని కంకల్ గ్రామానికి చెందిన యువజన సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం చేవేళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. పూడూరు మండల పరిధిలోని కంకల్ గ్రామంలో 1100 ఏండ్ల క్రితం కళ్యాణి చాళుక్యుల నాటి కాలంలో రాసిన శాసనాలు, విగ్రహాలు ఉన్నట్లు ఎంపీకి వివరించారు. గత నెలలో పురావస్తు శాఖ పరిశోధకులు ఫ్లిచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో శివనాగిరెడ్డి, పరిశోధకులు హరగోపాల్ ఇక్కడి విగ్రహాలు, శాసనాలను పరిశీలించి క్రీ,శ,1129, 1130, 1132 కాలానికి చెందినవిగా గుర్తించినట్లు వివరించారు. ప్రస్తుతం గ్రామంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయం వద్ద సుమారు 60కి పైగా విగ్రహాలు ఉన్నాయని తెలిపారు. ఈ శాసనాలు, విగ్రహాలను ముందు తరాలకు వివరించేలా ఉండేందుకు కంకల్ గ్రామంలో మ్యూజియం ఏర్పాటుకు కృషి చేసి నూతన భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించాలని కోరారు. వీరభద్రేస్వార స్వామి జాతర ఉత్సవాలకు రావాలని ఎంపీ ని కోరినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి మంగళి రవి కుమార్ తెలిపారు. వీరితో పాటు యువజన సంఘాల సభ్యులు ఉన్నారు.

సీసీఐ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీసీఐ కార్మికులు

తాండూరు రూరల్, ఫిబ్రవరి 22 : సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తాండూరు మండల పరిధిలోని కరణ్‌కోట సీసీఐ కార్మిక సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సీసీఐ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప, సీఐటీయూ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ శనివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల కోసం వెంటనే ఈఎస్ఐ దవాఖాన ఏర్పాటు చేయాలని కోరారు. సీసీఐ కంపెనీలో ఉద్యోగ విరమణ పొందిన 80 మందికి గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. అలాగే భర్తను కోల్పోయిన 20 మందికి న్యాయం చేయాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం కాలయాపన చేస్తున్నదని తెలిపారు. పెన్షన్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇన్సూరెన్స్ డబ్బు ఇప్పించాలని తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి

కులకచర్ల, ఫిబ్రవరి 22 : అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు కులకచర్లలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన వివిధ ప్రతిభా పోటీలను మిషన్ వాత్సల్య తరపున పిల్లలకు బాలల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎస్‌వో దేవి తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో కే.నిహారికకు ప్రథమ బహుమతి, జే.బిందుకు ద్వితీయ, రమాదేవికి తృతీయ బహుమతి రావడంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాణ్యమైన విద్యను అందించాలి

- అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి
- ఏఐ ప్రోగ్రాం కోసం ఎన్నారం ప్రాథమిక పాఠశాల ఎంపిక
- పాఠశాల పరిస్థితులను పరిశీలించి.. విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన
- ఉపాధ్యాయులకు పలు సూచనలు

కేజీబీవీ విద్యార్థినులతో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి

బంట్వారం/కోట్‌పల్లి, ఫిబ్రవరి 22 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి సూచించారు. కోట్‌పల్లి మండల పరిధిలో ఆమె శనివారం ఆకస్మికంగా పర్యటించారు. ఎన్నారం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఎన్నారం ప్రాథమిక పాఠశాలకు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్రోగ్రాం కోసం ఎంపిక చేయడంతో ఇక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిసింది. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి నీటి వసతిపై ఆరా తీశారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని ఆమె దృష్టికి తీసుకు రావడంతో బోరు బావి మంజూరుకు చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు స్కూల్ స్థాయి నుంచే ఉన్నత అవకాశాలు కల్పించేలా బోధన సాగాలన్నారు. మన విద్యా వ్యవస్థ బాగుందని, నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలన్నారు.

గోనూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తాండూరు రూరల్, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని గోనూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో నుంచి పొలాలకు వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డు వేశారు. ఈజీఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నేడు ఊరెళ్లలో ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 22 : చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామంలో ఆదివారం హైదరాబాద్ టీఎక్స్ దవాఖాన సౌజన్యంతో యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, దంత, కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. కండ్ల అద్దాలు, ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తాం

కులకచర్ల, ఫిబ్రవరి 22 : పాంబండ ఆలయ ఆవరణలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జీవమిత్ర ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న జాతరతో పాటు వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్లాస్టిక్‌కు బదులుగా వేరే క్యారీ బ్యాగులు వాడేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జీవమిత్ర ఆర్గనైజేషన్ సభ్యులు భరత్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బాలనర్స య్య, నరేందర్, అర్చకులు పాండుశర్మ, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్న జీవమిత్ర ఆర్గనైజేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ కృష్ణంరాజు

యాచారం, ఫిబ్రవరి 22 : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ కృష్ణంరాజు సూచించారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ పరిధిలో ఉన్న మేడిపల్లిలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, అక్రమ రవాణా తదితర అంశాలపై యువకులు, గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు, ధూమపానం, పేకాట తదితర చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎలాంటి ఆపద వచ్చినా పోలీస్ శాఖ అన్ని విధాలుగా యువతకు అండగా ఉంటుందన్నారు. గ్రామస్తులు దోపిడీలు, దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా వెంటనే 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటా..

కడ్తాల్, ఫిబ్రవరి 22: కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ విద్యుదాఘాతంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు... శనివారం ఉదయం ప్రవీణ్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి వెంకటేశ్ సమాకూర్చిన రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎల్లయ్య, విజయ్‌కుమార్, చందు, రవి, పెంటయ్య, సతీశ్, మహేశ్, నరేశ్, రమేశ్, మల్లేశ్, శ్రీశైలం, రాజు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

పరిగి శివారులో ఈ నెల 21న జరిగిన రోడ్డు ప్రమాదం వార్తను టెలికాస్ట్ చేసిన ఘటనకు సంబంధించి పరిగికి చెందిన కుర్వ నరేశ్ తనకు ఫోన్ చేసి దుర్భాషలాడడంతోపాటు చంపుతానని బెదిరించారని జర్నలిస్టు డి.దర్శన్‌కుమార్ పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశారు. - పరిగి, ఫిబ్రవరి 22

హయత్‌నగర్‌లో కిసాన్ మేళా

సైదాబాద్ ఫిబ్రవరి 22: సంతోశ్‌నగర్ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం(క్రీడా), కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) రంగా రెడ్డి జిల్లా ఐసిఆర్ – సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కిసాన్ మేళా ను నిర్వహిస్తున్నట్లు సంతోష్ నగర్ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం (క్రీడా) సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. హయత్ నగర్ లోని రీసెర్చ్ ఫార్మ్ (హెచ్ఆర్ఎఫ్)లో జరిగే కిసాన్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. కిసాన్ మేళాలో పత్తి పంట సాగులో పత్తి ఉత్పాదకతను పెంచడానికి ఉత్తమ పద్ధతులపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అదే విధంగా పంటల ఉత్పాదకులకు సంబంధించిన ప్రదర్శనలు జోన్ల వారిగా ప్రదర్శన ఉంటాయని తెలిపారు. కిసాన్ మేళాలో మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వై.జి. ప్రసాద్, నాగపూర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ ఎన్ మీరా, హైదరాబాద్ (క్రీడా) డైరెక్టర్ వికే సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కె వి కె కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర నిధులతో జరుగుతున్న పనులను తనిఖీ చేసిన కేంద్ర బృందం

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

కందుకూరు, ఫిబ్రవరి 22: మండలంలోని వివిధ, గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటించారు. కామన్ రివ్యూ మిషన్(CRM) టీం కేంద్ర, రాష్ట్ర నిధులతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల అమలు, పనితీరును శనివారం పరిశీలించారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని తిమ్మాపూర్,రాచులూరు. లేమూర్, గ్రామపంచాయతీలను తనిఖీ చేశారు. తిమ్మాపూర్‌లో రైతు పొలంలోని ఫారంపాండు సందర్శించి అక్కడ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. వారి యొక్క సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడగడంతో కూలీలు రోజు వారి కూలీ పెంచాలని, పని దినాలు 100 రోజులు కాకుండా పెంచాలని, కూలీలకు గడ్డపార చార్జీలు ఇవ్వాలని, పని పరిమాణం తగ్గించాలని కోరారు. రాచులూరు ,గ్రామపంచాయతీలో పండ్ల తోటల పెంపకం, క్యాటిల్ షెడ్ సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. లేమూరులో పిఎంజిఎస్‌వై నిధులతో నిర్మించిన రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం అధికారులు డాక్టర్ ఎన్ సి పాల్, జావిద్, ఇక్బాల్ ఖాన్, వికాస్‌కుమార్, అవిజిత్ దాస్, చంద్రయ్య, రంగారెడ్డి డీఆర్‌డీఓ శ్రీలత, డీపీవో సురేశ్‌కుమార్, హౌసింగ్ ఎస్సీ భాస్కర్ పీడీ చాంప్ల పంచాయతీరాజ్ డీఈ అనిల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత, నరేందర్‌రెడ్డి, చరణ్, ఎస్పీఎం మురళి, కృష్ణమూర్తి, ఎంపీఓ గీత, పంచాయతీరాజ్ ఏఈ సతీశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, రాచలూరు కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఏపీవో రవీందర్ రెడ్డి, ఈసీ సుగుణ, టెక్నికల్ అసిస్టెంట్లు,డి ఆర్ డి ఓ సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కులకచర్ల, ఫిబ్రవరి 22 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని బాలబాలికలను 5వ తరగతిలో చేర్పించేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించే పరీక్షకు 5వ తరగతి ప్రవేశానికి 260మంది విద్యార్థులు, 6,7,8,9వ తరగతి ప్రవేశానికి 257మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు 10గంటల వరకు చేరుకోవాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్ష రాసేందుకు వచ్చే విద్యార్థులు హాల్ టికెట్, గుర్తింపు కార్డు (ఆధార్), ప్యాడ్, పెన్ను తెచ్చుకోవాలన్నారు.

విద్యానగర్‌కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యానగర్ కాలనీ అధ్యక్షుడు పాషా, ఉపాధ్యక్షుడు శేఖర్

ఆమనగల్లు, ఫిబ్రవరి 22 : ఆమనగల్లు మున్సిపాలిటీలోని 9వ వార్డు విద్యానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ అధ్యక్షుడు పాషా, ఉపాధ్యక్షుడు వర్కాల శేఖర్ కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ నీటిని ఇంటింటికీ అందించాలన్నారు. అంతర్గత మురుగు కాల్వలు, కాలనీలో విద్యుత్ దీపాలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మురుగు కాల్వలోని నీరు బయటకు లీక్ కావడంతో కాలనీలో మురుగు పారి దోమలు వృద్ధి చెంది కాలనీవాసులు ఆనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే ఇండ్ల మధ్యన ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని వారు కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పాషా తెలిపారు.

పిగ్లీపూర్ గుడిలో వెండి చోరీ

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 22: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పిగ్లీపూర్ గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో వెండి వస్తువులు చోరీ అయ్యాయి. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. ఆలయంలో పూజారి రంగం శ్రీనివాస్ ప్రతి మంగళవారం, శనివారం పూజలు చేస్తుంటారు. ఈ నెల 18న పూజలు చేశాక, తాళం వేసి ఇంటికి వెళ్లారు. తిరిగి శనివారం గుడికి వెళ్లగా తాళం విరగ్గొట్టి ఉన్నది. స్వామివారి వెండి వస్తువులు చోరీకి గురయినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 22: బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. హయత్‌నగర్‌కు చెందిన వేముల సద్గుణ శేకర్ శుక్రవారం సాయంత్రం పోల్కంపల్లి నుంచి హయత్‌నగర్‌కు బైక్‌పై వస్తున్నాడు. మార్గమధ్యలో సంఘినగర్ దగ్గరికి రాగానే బైక్ అదుపు తప్పి కింద పడింది. శేఖర్ తలకు తీవ్రగాయాలై మృతి చెందాడు. శేఖర్ సోదరుడు నాగేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి మునవత్ సువర్ణ W/o మునవత్ భాస్కర్, వయస్సు 32 సం॥లు, వృత్తి : గృహిణి, ఇంటి.నెం: 30-30,ఇంటి.నెం:5-25, మల్యర్ బావి తాండ, గంగారం గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రము వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : మల్యర్‌బావి తాండ, గంగారం గ్రామ పంచాయితీ, మహేశ్వరం మండలం, రంగారెడ్డి ఇం.నెం.5-25, 275.00 చదరపు గజములు, 630.00 చదరపు మీటర్లు.
హద్దులు : తూర్పు: రోడ్డు పడమర: రోడ్డు, ఉత్తరము: బోడియ గారి ఇల్లు, దక్షిణము: తోడ్య గారి ఇల్లు.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, వడిత్య శారదమ్మ W/o బాల్య నాయక్, R/o 6-152/2,వృత్తి: వ్యాపారము, నివాసము గా॥ కుసుమ సముద్రం, అలగడ్డ తాండ, కుల్కచర్ల మండలము జిల్లా॥ వికారాబాద్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : గా॥ కుసుమ సముద్రం, అలగడ్డ తాండ, కుల్కచర్ల మండలం, జిల్లా॥ వికారాబాద్, కుసుమసముద్రం ఇంటినెం. 1-4/3,279.61. చదరపు గజములు గృహము కలదు.
హద్దులు : తూర్పు: రోడ్డు, పడమర: దానకర్ర భాలీ స్థలం, ఉత్తరము: వడిత్య జాన్యనాయక్ భాలీ స్థలం, దక్షిణము: వడిత్య కిషన్ నాయక్ స్థలం.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,శ్రీ రమేష్ గౌడ్ తండ్రి రాజయ్య వయస్సు 43సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము ఇం.నెం. 1-52, చిన్న ఎల్కిచర్ల, మండలము కొందుర్గు జిల్లా॥ రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు లోను ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఇట్టి యొక్క ఆస్తిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచినందు సంప్రదించ చగలరు. లేనిచో ఈ యొక్క ఆస్తిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : మహదేవ్‌పూర్ గా॥కొందుర్గు మం॥ రంగారెడ్డి జిల్లా మహదేవ్‌పూర్ గ్రామ శివారులో గల సర్వే నం.194,194/ఆ, 194/ఆలో ఫ్లాటునం-22 యొక్క వైశాల్యం 200. చ.గజముల ఫ్లాటు కలదు. ఫ్లాటు నం -21. 200.చ.గజములు కలదు.
హద్దులు : తూర్పు: ఫ్లాటు నం-6. పడమర: 25 ఫీట్ల వెడల్పు రోడ్డు. ఉత్తరము: 30 ఫీట్ల వెడల్పు రోడ్డు. దక్షిణము: ఫ్లాటు నెం.22.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

IN THE HIGH COURT OF JUDICATURE AT HYDERABAD FOR THE STATE OF TELANGANA
Arbitration
Application No. 244 of 2024
Between:
Cheedala Tirumala Rao...Petitioner
And
M/s Ultimate Software Solutions Pvt. Ltd., Represented by Mr. Rajashekar Reddy Yarram (Director) and Ors. ...Respondents
Notice is hereby issued pursuant to the order of the High Court of Judicature at Hyderabad for the State of Telangana in Arbitration Application No. 244 of 2024 filed by Mr. Cheedal Tirumala Rao against i) M/s. Ultimate Software Solutions Pvt. Ltd; ii) Mr. Rajshekar Reddy Yarram, iii) Mr. Kandati Anil Kumar, iv) Mr. Ravindra Valluri. Therefore, M/s. Ultimate Software Solutions Pvt. Ltd., Represented by Mr. Rajshekar Reddy Yarram is hereby called upon to appear in person or through his duly instructed counsel on 04-03-2025 before the Hon'ble Court, failing which the Arbitration Application No. 244 of 2024 shall be decided ex-parte.
EKANT HIRANANDANI
(Counsel for Petitioner)
PH-5A, Shanti Nivas Apartments, New Mettuguda, Secunderabad, Hyderabad, Telangana-500 017,
Ph.No. 9912183337.

బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ మాండ్ల రాందేవ్ రెడ్డి, తండ్రి: మాండ్ల జగనాథ్ రెడ్డి దిగువ షెడ్యూల్ ఆస్తిని దాని యజమాని శ్రీ ఎస్.గోపాల్, తండ్రి: ఎస్.జేత్యా నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు. ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు సదరు అమ్మకం లావాదేవీకి సంబంధించి ఏదేని అభ